ఘనంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

మేడ్చల్ : తన జన్మదినం సందర్భంగా తిరుపతిలోని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్ కలిసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

మేడ్చల్ కలెక్టరేట్: నాగారంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలు, పాల్గొన్న సీనియర్ నేత సాయినాథ్‌గౌడ్, నాయకులు

నేడుచాకలి ఐలమ్మ వర్ధంతి

కాప్రా, సెప్టెంబర్ 9: వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఈసీఐఎల్ చౌరస్తాలో మంగళవారం ఉదయం 9, రామంతాపూర్‌లో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ఐలమ్మ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించనున్నట్టు ఏఎస్‌రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమాలకు అందరూ హాజరు కావాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

బోడుప్పల్/మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9: ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 89 ఫిర్యాదు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలనుంచి దరఖాస్తులను మేయర్ అజయ్‌యాదవ్, కమిషనర్ రామలింగం దరఖాస్తులను స్వీకరించారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

మల్కాజిగిరి, సెప్టెంబర్ 9: కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం దూలపల్లిలోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్యాలయం లో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలంగౌడ్, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, నాయకులు నక్కప్రభాకర్ గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, సతీష్‌కుమార్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి కృషి



ప్రహరీనిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్, సెప్టెంబర్9 ప్రజాపాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ 8వ డివిజన్ పరిధిలోని ముస్లింల కబ్రస్థాన్ ప్రహరీ పననిర్మాణ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ సీస వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులు ముజీబుద్దీన్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్ నర్సింహ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశవర్కర్లను పర్మినెంట్ చేయాలి

డీఎంహెచ్‌ఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూ నేతలు,ఆశవర్కర్లు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9: దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశవర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రేవతి కల్యాణి, హేమలత డిమాండ్ చేశారు. అలిండియా కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కమిటీ ఆధ్వరయలో కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యప్తంగా 10 లక్షల మంది ఆశవర్కర్లు పనిచేస్తున్నారని, 30 ఏండ్లుగా కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌గా పనిచేస్తున్నారని, జిల్లాలో 1273 మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు పనిచేస్తున్నారని, వారిని పర్మినెంట్ చేయడంతో పాటు రూ.26 వేల వేతనం, రూ.10 వేల పెన్షన్ అందజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు రాధా,వాసంతి, రాజకుమారి, మంజు, మంగ, తదితరులు పాల్గొన్నారు.

కాళోజీకి ఘన నివాళి

మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికానర్సింహారెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు.

కలెక్టరేట్‌లో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్,సెప్టెంబర్9: కాళోజీ ఆశయా లు భవిష్యత్తరాలకు ఆదర్శమని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆదనపు కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, అధికారులు పాల్గొన్నారు.

ఉప్పల్: హబ్సిగూడలోని బచపన్ అకాడమిక్ పబ్లిక్ స్కూల్‌లో కాళోజి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష ఔన్నత్యాన్ని తెలిపే పాటలు, ఉపన్యాసాలు, సూక్తులు, డ్యాన్స్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శివ్‌కుమార్, కరస్పాండెంట్ కల్పన, పాఠశాల ఇన్‌చార్జి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **రామంతాపూర్:** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీహిత తన నాట్య విన్యాసంతో అందరినీ అలరింపజేశారు. ఏరువాక పాట, విద్యార్థుల కాళోజీ వేషధారణలుతోఅనిష్‌రెడ్డి లఘు ప్రసం గం, కవుల వేషధారణలు,పద్యాలు,సోది చెప్పడం, బుర్ర కథలు,పిట్టల దొరలాంటి అనేక అంశాలతో అందరిని ఆశ్చర్య చకితులను జేశారు. ఈ కార్యక్రమంలో వాఖ్యత గీతా వాణి,అధ్యాపకులు వెంకట్‌రెడ్డి,పద్మావతి,యాస్మిన్,రవిసుధ,దీప్తి,సమత, మాధవి,లత,నాగసాయి,సంధ్య పాల్గొన్నారు.

● **ఘట్‌కేసర్:** పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో చైర్మన్ బి.కొం డల్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● **నేరేడ్‌మెట్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కాళోజీ జయంతిలో వక్త సంగిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. జగన్, అధ్యాపకు లు బి. శోభన్‌బాబు, డా. రాజేశ్‌కుమార్, డాక్టర్ అహల్య, డా. వెంకటరెడ్డి, ప్రదీప్, హరిత, లలిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

● **మేడ్చల్:** కాళోజీ జయంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు దేవరాజు, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణయాదవ్, మహేశ్, కో ఆప్షన్ సభ్య డు నవీన్‌రెడ్డి, నాయకులు శ్రవణ్‌కుమార్‌గుప్తా, మల్లేశ్‌గౌడ్, మధుకర్‌యాదవ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

● **కీసర:** రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో తెలుగుభాషా దినోత్సవంలో పలువేషధారణలలో విద్యార్థులు

పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు

విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలి

ఘట్‌కేసర్,సెప్టెంబర్9: విద్యార్థులు పట్టుదలతో, సమయాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఎన్ఎంఆర్ విద్యా సంస్థల చైర్మన్ నల్ల మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని ఎన్ఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు ప్రస్తుతం ఉన్న పోటీతత్వాన్ని ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్,ఎన్ఎంఆర్ విద్యా సంస్థల చైర్‌పర్సన్ కేతిరెడ్డి సంధా వళి,హెచ్ఓడిలు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్ఎంఆర్ విద్యా సంస్థల చైర్మన్ మల్లారెడ్డి

డివిజన్ సమస్యలన్నీ పరిష్కరిస్తా

చంద్రగిరికాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 9: వినాయకనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం డివిజన్‌లోని చంద్రగిరి కాలనీలో చెత్తనివారణపై స్థానికులతో కలిసి పర్యటించారు. చెత్తపై కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి చెత్తను తొలిగించేందుకు కృషి చేశారు. కార్యక్రమంలో రాంకీ దయానంద్, సాయి, జవాన్ భాస్కర్, డివిజన్ కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

నాగారం 3వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9: నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు గోకుల్ కాలనీలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ కళావతి,కాలనీ వాసులుపాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మేడ్చల్, సెప్టెంబరు 9 : పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...విశ్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామ పరిధిలోని ఒక ఫంక్షన్ హాల్‌లో పేకాట ఆడుతున్న వచ్చిన సమాచారం మేరకు మేడ్చల్ పోలీసులు ఎస్వోటీ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడు మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.41వేల నగదు, ఆరు సెట్‌ల ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9: జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్యశిక్షణ కేంద్రంలో 15వ బ్యాచ్ అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధికారి గోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, కంప్యూటర్, బ్యూటిషన్‌లలో 3 నెలల శిక్షణ ఇస్తారని, ఆసక్తిగల అభ్యర్థులు శిక్షణ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నంబర్లు 7989405049, 7660919518 సంప్రదించాలని అన్నారు.

పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 9: ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్, ఆపై విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థుల నుంచి పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షమ అధికారి ఎం.కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 విద్యా సంవత్సరానికి కొత్తగా స్కాలర్‌షిప్, రెన్యూవల్ చేసుకోవడానికి డిసెంబర్ 31వ తేదీ చివరి తేదీ అని, అర్హులైన దివ్యాంగ విద్యార్థులు తెలంగాణ ఈ పాస్ వెబ్ సైట్ TELANGAN AEPA SS.CGG.GOV.IN లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కీసరగుట్టలో భక్తుల పూజలు

భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ సిబ్బంది

కీసర, సెప్టెంబర్ 9: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మహాన్యాస రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకీ సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

అదృశ్యమైన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

కిరణ్‌సాయిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

దుండిగల్, సెప్టెంబర్ 9 : బాచుపల్లి పీఎస్ పరిధిలో ఆదివారం అదృశ్యమైన బాలుడి ఆచూకీ లభించింది. సదరు బాలుడిని పోలీసులు అతడి తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపేట్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్పకు చెందిన బాలుడు కిరణ్‌సాయి (13) ఆదివారం ఇంట్లో చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన బాలుడి తల్లి కృష్ణవేణి మధ్యాహ్నం బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు ప్రారంభించిన సీఐ ఉపేందర్ రావు బాలుడి ఆచూకీ కోసం రెండు టీమ్‌లు ఏర్పాటు చేసి గాలించారు. బాలుడు ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కిరణ్‌సాయిని అక్కడి నుంచి తీసుకు వచ్చి ఆదివారం రాత్రే తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి ఆచూకీని తెలుసుకున్న బాచుపల్లి పోలీసులను కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు అభినందించారు. కాగా ఖైరతాబాద్ గణేశుడిని ప్రత్యక్షంగా వీక్షించేందుకే తాను అక్కడికి వెళ్లినట్లు బాలుడు కిరణ్ సాయి పోలీసులకు తెలిపాడు.

వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

మల్కాజిగిరి: అల్వాల్ సర్కిల్‌లోని వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



డివిజన్‌లోని శ్రీనివాస ఆఫీసర్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద కాలనీ మహిళలు పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యేక సరస్వతిపూజ నిర్వహించారు. -కాప్రా

మేడ్చల్: మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో వినయకుడికి పూజలు నిర్వహిస్తున్న చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి,కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు జకట దేవరాజు, తుడుం గణేష్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, జంగ హరికృష్ణయాదవ్, కౌడె మహేశ్, కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి, నాయకులు శ్రవణ్‌కుమార్‌గుప్తా, మల్లేశ్‌గౌడ్, మధుకర్‌యాదవ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: తూంకుంట మున్సిపాలిటీ హకీంపేటలోని న్యూ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, జగన్, ఆనంద్‌యాదవ్, రాజుయాదవ్, సురేందర్‌గౌడ్ వినాయక పూజ, అన్నదానం చేశారు

మల్కాజిగిరి: మౌలాలిలో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్

క్యాన్సర్ అవగాహన

కొండాపూర్,సెప్టెంబర్ 9 : హైటెక్‌సిటీలోని మెడికవర్ క్యాన్సర్ ఇన్సిటిట్యూట్‌లో సోమవారం మహిళల్లో అండాశయ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును స్పోర్ట్స్ అండ్ ఫిట్‌నెస్ కన్సల్టెంట్, మెంటల్ హెల్త్ అడ్వకేట్ దీప్తి అక్కి, నటీ లహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, ఇతరత్రా కారణాలతో మహిళల్లో ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వీటిల్లో క్యాన్సర్ ఒకటని, ముందస్తు స్క్రీనింగ్ పరీక్షల ద్వారా మహిళల్లో అండాశయ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చన్నారు. సరైన సమయంలో చికిత్సనందించడం ద్వారా వ్యాధిని జయించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రవీణ్ అడుసుమిల్లి, మహేశ్ డెగ్లూకర్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రముఖులు

IN THE COURT OF THE HON'BLE ADD JUNIOR CIVIL JUDGE AT GAJWEL
OS.No.245 of 2023
Between:
Yamsani Jyothirmai.
...Plaintiff.
AND
Yamsani Krishna Murthy and others.
...Defendants.
To,
Smt. Yamsani Padma W/o Krishna Murthy, aged 56 years, Occ: House hold, R/o H.No.2-73, Kashireddypally village of Markook Mandal, Siddipet District, presently residing at Padmavathi Kiran Store, H.No.38-15-36/12, Vinobha Nagar, Malkajgiri Mandal, Sainikpuri, Medchal - Malkajgiri District.
Please take notice that the plaintiff has filed the above case against you and others and the case stands posted to 20-09-2024 for your appearance either in person or through your counsel at 10.30 A.M. If you fail to appear the above Hon'ble Court the matter will be decided ex-parte.
// BY ORDER OF THE COURT //
G.BALAMUKUNDA REDDY Advocate, Gajwel.
Cell: 9440710698.